# కాన్వెంట్ కోచింగ్

ఈజీఛైర్లో కూర్చుని పేపరు చదువుతున్న పరంధామయ్యకి కాఫీ అందించింది జానకమ్మ. పరంధామయ్య కాఫీ చప్పరించసాగాడు.

"పండుగాడిని స్కూల్లో చేర్పించడం గురించి ఏం చేశారు?.... వాట్ డూయింగ్స్?...." అంది జానకి.

పరంధామయ్యకి పొలమారి దగ్గొచ్చేసింది.

"ఊఁ.... వాడిని స్కూల్లో చేర్పించే విషయం గురించి మాట్లాడితే చాలు....మీకు దగ్గొచ్చేస్తుంది....ఎప్పుడూదగ్గింగ్....దగ్గింగ్....దగ్గింగ్"

"అబ్బబ్బ.... ఇంట్లో ఉంటే ప్రాణాలు తినేస్తావ్....నన్ను కాఫీ తాగనిస్తావా లేదా?" పరంధామయ్య చురచుర చూశాడు.

జానకమ్మ మూతి తిప్పింది.

"హుఁ.... గొణిగింగ్స్.... ఆల్వేస్ గొణిగింగ్స్...."

పరంధామయ్య కాఫీతాగేసి కప్పు టీపాయ్‌మీద పెడ్తూ అన్నాడు.

"ఊఁ.... ఏంటి ఇప్పుడు చెప్పు"

"పండుగాడిని స్కూల్లో ఎప్పుడు చేర్పిస్తారు.... ఎడ్మిషన్లేమో క్లోజింగ్....మీరేమో ఐడిలుగా సిట్టింగ్స్....ఏదైనా మంచి ఇంగ్లీషు కాన్వెంటులో చేర్పించండి...."

"మూడో తరగతి చదివేవాడికి ఏ స్కూలైతేనేం....కాన్వెంటులోనే చేర్పించాలనేం ఉంది?"


"భలేవారే.... కాన్వెంటులో ఎడ్మిషనింగ్స్ అయితే ఇంగ్లీషు బాగా వస్తుంది. నేను చిన్నప్పుడు అయిదవ తరగతిదాకానే చదివాను....అయితేనేం....అ చదవేదో కాన్వెంటులోనే చదివాను. నా యింగ్లీషు చూడండి..

ఈ రోజుల్లో డిగ్రీ చదివినవాళ్ళు కూడా నాతో నో టాకింగ్ ఇన్ ఇంగ్లీ నాతో ఇంగ్లీష్‌లో మాట్లాడలేరు...." అంది జానకమ్మ గర్వంగా.

"సర్లే సర్లే....కాస్త నీ వాగుడు కట్టిపెట్టు.... కాస్సేపయ్యా పండుగాడిని తీస్కెళ్ళి కాన్వెంటులో చేరుస్తా...." అన్నాడు పరం మయ్య పేపర్లో తలదూరుస్తూ.

కాస్సేపయ్యాక పండుని వాళ్ళ కాలనీకి దగ్గర్లో ఉన్న ఒక కాన్వె టుకి తీసుకెళ్ళాడు పరంధామయ్య.

ఆ కాన్వెంటు ప్రిన్సిపాల్ పరంధామయ్య ఆస్తి వివరాలు క క్కుని సంతృప్తి చెంది పండుకి సీటివ్వడానికి ఒప్పుకున్నాడు.




డొనేషన్ మూడువేలు కట్టమన్నాడు.

"బాబోయ్.... మూడువేలా?.... కాస్త తగ్గించండీ—" అన్నా పరంధామయ్య.

ప్రిన్సిపాల్‌కి పరంధామయ్యకి మధ్య డొనేషన్‌కి సంబంధిం బేరాలు జరిగాయ్ కాస్సేపు.

చివరికి ప్రిన్సిపాల్ తొమ్మిది రూపాయల తొంభై అయిదు పైస తగ్గించడానికి ఒప్పుకున్నాడు.

"అదేం లెక్క....పది రూపాయలు అనొచ్చుగా?" విస్తుపోతూ న్నాడు పరంధామయ్య.

"హిహిహి.... నేను ఇదివరకు చెప్పుల వ్యాపారం చేశాను" న్నాడు ప్రిన్సిపాల్ సిగ్గుపడ్తూ.

"మరి ఫీజుల మాటేంటి?" అన్నాడు పరంధామయ్య.

"ఎడ్మిషన్ టైంలో రెండువేలు కట్టాలి. తరువాత నెలనెలా నభై ూపాయలు ట్యూషన్ ఫీజు కట్టాలి...."

పరంధామయ్య గుడ్లు పెద్దవిచేసి గుండెలమీద చెయ్యేసుకుని గాశాడు.

"రెండువేలా?.... ఎందుకూ?"

"ఎందుకేమిటి?.... ఎడ్మిషన్ ఫీజు, స్పెషల్ ఫీజు, లైబ్రరీఫీజు, స్పోర్ట్సు ఫీజు, పుస్తకాల ఫీజు, స్కూల్ డ్రస్ ఫీజు, చాకెట్లు ఫీజు, ఫీజు....ఇంకా ఇలాంటి ఫీజులు చాలా ఉన్నాయ్ అందులో..."

"అయినా పుస్తకాల కెంతవుతుందండీ.... టెక్స్ట్ బుక్కులూ, ట బుక్కులు అన్నీ కలిపి సంవత్సరానికి వందరూపాయలు దాటవు. స్కూల్ డ్రెస్ మేమే కుట్టించుకుంటాం.... పిల్లాడు ఏడిస్తే చాక్లెట్లు, స్కెట్లు మేమే ఇచ్చుకుంటాం.... రిక్షాకూడా అక్కర్లేదు. మా ఇల్లు క్కడికి దగ్గరే... పండుగాడు నడుచుకుని వచ్చేస్తాడు...."

"అబ్బే....కుదర్దండీ....అన్నీ మీరు కొనుక్కుంటామంటే మా పులన్నీ ఏం కావాలి...." అన్నాడు ప్రిన్సిపాల్.

"షాపులా.... అవేంటి?" ఆశ్చర్యంగా చూశాడు పరంధామయ్య.

"మరి?.... స్కూలు పిల్లలికి అన్నీ సప్లయ్ చేయ్యడానికి బట్టల పు, కిరాణాషాపు, స్టేషనరీ షాపు, టైలరింగ్ షాపు అన్నీ పెట్టాం.... కపోతే స్కూలు ఫీజులవల్ల మాకేం వస్తుంది?—మాకొచ్చే లాభాలన్నీ బిజినెస్సుల వల్లే...." అన్నాడు ప్రిన్సిపాల్ అమితానందంతో.

స్పెషల్ ఫీజుల విషయంలో పరంధామయ్యకీ ప్రిన్సిపాల్‌కీ బేరాలు గాయి కొద్దిసేపు.

"సరేలెండి.... మీరంతగా బ్రతిమలాడుతున్నారు కాబట్టి పదకొండు రూపాయల తొంభై అయిదు పైసలు తగ్గిస్తాను...."అన్నాడు ప్రిన్సిపాల్.

పరంధామయ్య అన్ని ఫీజులూ కట్టేసి పండుగాడిని స్కూల్లో చేర్పించేశాడు.

"మీవాడిని రేపటినుండీ స్కూలుకి పంపించండి" అన్నాడు ప్రిన్సిపాల్.

పరంధామయ్య పండుని తీసుకుని ఇంటికి వెళ్ళిపోయాడు.

మర్నాడు పండు స్కూలుకి వెళ్ళాడు.

ముందు ఇంగ్లీషు క్లాసు, టీచరు క్లాసులోకి అడుగు పెట్టింది. పిల్లలంతా గోలగోలగా మాట్లాడుకుంటున్నారు.

"ఏమ్.... ష్‌ష్.... నో టాకింగ్స్.... నో టాకింగ్స్.... అల్ మెయిన్స్ టెయినింగ్స్ సైలెన్.…" అంది ఇంగ్లీషు టీచరు మేరీ టేబులు మీద గట్టిగా గుద్దుతూ.

పిల్లలందరూ నిశ్శబ్దంగా కూర్చున్నారు. మేరీ అటెండెన్సు తీసుకుని "ఒరే గోపీ.... ఈ క్లాసుకి మానిటర్‌వి నువ్వేనా?" అంది.

"అవును మేడమ్...." అన్నాడు గోపీ అనబడే అబ్బాయి లేచి నిలబడి.

"నువ్విక్కడికొచ్చి ఫస్టు లెసను రీడింగు....అల్ అదర్ పిల్లలు నీతోబాటు రీడింగు.... అండర్‌స్టాండింగూ?" అంది మేరీ టీచరు.

అండర్‌స్టాండింగు టీచర్.... అన్నాడు గోపీ.

పండుగాడికి నవ్వొచ్చింది.

"టీచర్.... మీరు ఇంగ్లీషు అచ్చు మా అమ్మలాగే మాట్లాడుతున్నారు హిహిహి...." అన్నాడు పండు.

"సైలెన్స్.... నోరు మూయింగ్.... ఒరేయ్ గోపీ! నువ్వు ఫస్టు లెసన్ రీడింగ్...." అంది మేరీ టీచర్.

గోపీ పాఠం చదువుతుంటే మిగతా పిల్లలు అందరూ అతను అన్నాదాన్ని రిపీట్ చెయ్యసాగారు.

మేరీ టేబులు మీద తలపెట్టి నిద్రపోయింది.

మొదటి పిరియడ్ అయినట్లుగా గంట కొట్టారు. గోపీ మేరీని తట్టి లేపితే ఆమె లేచి వెళ్ళిపోయింది.

"తర్వాత లెక్కల టీచర్ లక్ష్మి వచ్చింది.

"ఈ వేళ ఎక్కాలు నేర్చుకుందాం... నాతోబాటు చెప్పండి.... రెండొహట్ల రెండు...." అంది లక్ష్మి.

రెండొకట్ల రెండు...." అన్నారు అందరు పిల్లలూ.

లక్ష్మి పిల్లలందరివైపూ కోపంగా చూసింది.

"రెండొకట్ల కాదు.... రెండొహట్ల అనాలి! అనండి రెండొహట్ల రెండు...."

రెండొహట్ల రెండు...."

రెం[డెంనాళ్లు...."

"రెం[డెంనాళ్లు...."

"రెండుమ్మాళ్లంది...." అన్నాడు పిల్లలందరూ.

"రెండు మూళ్లందికాదు మేడమ్....రెండు మూళ్ళారు" అన్నాడు పండు.

లక్ష్మి పిల్లలకి కినిపించకుండా అటు పైపు తిరిగి నాలుక కొరుక్కొని మళ్ళి ఇటుతిరిగి "హిహిహి.... ఊర్కే అలా అన్నానోచ్.... ఒరేయ్ గోపీ.... నువ్విక్కడకి వచ్చి రెండో ఎక్కం అందర్తో అనిపించు...." అని గోపీకి డ్యూటీ అప్పజెప్పి టేబులుమీద నిద్రపోయింది. లెక్కల టీచర్ లక్ష్మి.

తరువాత క్లాసులు కూడా ఇలాగా జరిగాయ్. ఆఖరి క్లాసు తెలుగు. తెలుగు టీచర్ మార్గరెట్టు క్లాసులోకి వచ్చింది.

"పిల్లలూ! నేను బోర్డుమీద కొన్ని ప్రశ్నలు రాస్తాను....మీరు వాటికి జవాబులు రాయాలి...." అంది మార్గరెట్టు.

పిల్లలు తలలూపారు.

"మొదటి ప్రశ్న.... క్రుష్ణుడికి భార్యలెంతమంది?" బోర్డుమీద రాసింది మార్గరెట్టు.

పండు లేచి నిలబడ్డాడు.

"టీచర్.... క్రుష్ణుడు అలా రాయకూడదు...." మార్గరెట్టు కోపంగా చూసింది. "మరెలా రాయాలో నువ్వురాసి చూపించు" అంది గర్జిస్తూ.

పండు బోర్డు దగ్గరికి వెళ్ళి "కృష్ణుడు" అని రాశాడు బోర్డుమీద.

"అదేంటి అలా రాశావ్?.... "క" పక్కన అదేంటి?" అంది మార్గరెట్టు కోపంగా.

"మీరు 'కు' కింద క్రావడి పెట్టారండీ.... కానీ కృష్ణుడు అని రాసేప్పుడు 'క' పక్కన వట్రసుడి పెట్టాలండీ.... దాన్ని వట్రసుడి అంటారు...." అన్నాడు పండు.

మార్గరెట్టు మొహం ఎర్రగా మారింది.

"ఏం సుడి?...." అడిగింది.

"వట్రసుడి టీచర్" అన్నాడు పండు నిర్భయంగా.

"హవ్వ.... హవ్వ...." నోటి మీద కొట్టుకుంది మార్గరెట్ "ఏదీ.... బెత్తం ఏదీ...." బెత్తం అందుకుని పండుని చితకబాదింది. గోలగోలగా ఏడవడం మొదలుబెట్టాడు.

ఈ గోలకి ప్రిన్సిపాల్ పరుగెత్తకుంటూ వచ్చాడు.

"ఏమైంది.... ఏమైంది?"

"ఛీ.... నా నోటితో చెప్పలేను.... వాడనే అడగండి సార్...." అంది మార్గరెట్టు కొంగుతో ముఖం కప్పుకుని సిగ్గుపడ్తూ.

"చెప్పరా.... ఏమైంది?" పండుని అడిగాడు ప్రిన్సిపాల్.

"మరేమోనండీ కృష్ణుడు రాసేప్పుడు 'కు' కింద క్రావడి పెట్ట

కూడదు.... 'క' పక్కన వత్రుసుడి పెట్టాలని చెప్పానండీ...."
బెక్కుతూ, చొక్కా ఎత్తి కన్నీళ్ళు తుడుచుకుంటూ చెప్పాడు పండు.

"ఏం సుడి?" కళ్ళు పెద్దవి చేసి అడిగాడు ప్రిన్సిపాల్.

"వత్రుసుడి అండీ...."

"హవ్వ!.... హవ్వ!!" అన్నాడు ప్రిన్సిపాల్ కూడా నోటి మీద అరచేత్తో కొట్టుకుంటూ.

"చూశారా.... చూశారా.... ఎంత బూతుమాటలు అంటున్నాడో.... ఛీ...." అంది మార్గరెట్టు.

"ప్రిన్సిపాల్ బెత్తం అందుకుని "ఏరా?....స్కూల్లో బూతు మాటలు మాట్లాడతావా? ... అయ్...." అంటూ పండుని చితగొట్టాడు. పండు ఒళ్ళంతా కట్లు తేలిపోయింది. ఇంటికి ఏడ్చుకుంటూ వెళ్ళి జరిగిందంతా తండ్రి పరంధామయ్యకి చెప్పాడు.

ఆ మర్నాడు పరంధామయ్య పండుని తీసుకుని ఇంగ్లీషు కాన్వెంకిటు వెళ్ళి ప్రిన్సిపాల్ మీద విరుచుకు పడ్డాడు.

"మరి కొట్టరా.... బూతుమాటలు మాట్లాడుతున్నాడండీ మీవాడు." అన్నాడు ప్రిన్సిపాల్.

"ఛీ.... పాడు...." మార్గరెట్ మొహం కప్పుకుంది.

"అసలు మీకు తెలుగులో అక్షరాలన్నీ వచ్చా అని అడుగుతున్నాను. వత్రుసుడి అంటే బూతుమాటా?"

"కాని కాస్త బూతుమాటలా లేదూ?.... ఉంది కదండీ....?" అన్నాడు ప్రిన్సిపాల్ కాస్త మెత్తబడుతూ.

మీకే రాకపోతే ఇంక పిల్లలకేం నేర్పిస్తారు?.... ముందు మీరు నేర్చుకోండి...." కోపంతో చిందులు వేశాడు పరంధామయ్య.

"ఏమోనండీ.... అదంతా మాకు తెలీదు. ప్రతి విషయం మా తెలియాలంటే, మేం చెప్పాలంటే ఎలా?....ఇంటి దగ్గర మీరు ట్యూషన్ కూడా చెప్పించాలి బాబుకి...."

పరంధామయ్యకి ఒళ్ళుమండింది.

"మా అబ్బాయిని ఇక్కడ మాన్పించేద్దామనుకుంటున్నా.... నేను కట్టిన డొనేషన్లు, ఫీజులు అన్నీ వాపస్ ఇచ్చెయ్యండి...."

"ఒకసారి కట్టిన ఫీజులు వాపస్ ఇవ్వరండి"

నీ....నీ....నీ....నీ...."

ప్రిన్సిపాల్ చెవులు మూసుకున్నాడు "శివ శివ...."

మార్గరెట్టు "ఛీ....ఛీ—" అంటూ మొహం కప్పుకుంది.

"బూతులని వీటినంటారు— మా అబ్బాయి అన్నవన్నీ కాదు - పదరా పండూ" అంటూ పండుని లాక్కెళ్ళిపోయాడు పరంధామయ్య.

ఇంటికెళ్ళాక భార్య జానకితో చెప్పాడు.

"పండుగాడిని స్కూలు మాన్పించేశాను. స్కూలు ఫీజులు డొనేషన్లూ, స్పెషల్ ఫీజులూ, ప్రతి సబ్జక్టుకీ ఇంటి దగ్గర ట్యూషన్ ఫీజులూ ఇవన్నీ కలిసి వాడు కాలేజీకి వచ్చేసరికి దాదాపు యాభై వే అవుతుంది. వాడిని స్కూలు మానిపించేసి నేనే ఇంటిదగ్గర చదువు చె డైరెక్టుగా వాడిని మెట్రిక్యులేషనుకి కట్టిస్తా. యాభై వేలు మిగుల్తాయి. డబ్బు వాడికి కట్నం ఇవ్వడానికైనా పనికొస్తుంది.."

"వాడికి డౌరీసు ఇవ్వడమేంటి?" జానకమ్మ ఆశ్చర్యపోయింది.

"ఏమో.. వీడు పెద్దయ్యేసరికి మగాళ్ళు కట్నాలు తీసుకో పోయి ఆడాళ్ళకి కన్యాశుల్కం ఇవ్వాల్సిన రోజులు వస్తాయేమో ఎవ చెప్పగలం—"

జానకమ్మ ఇంగ్లీషులో అవాక్కయింది.